క్లుప్తంగా

వధూవరులకు ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న నేదురుమల్లి

వెంకటగిరి (సైదాపురం): వెంకటగిరి మండలం లాలాపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత మాదా భాస్కర్‌రావు గాయత్రి కుమారుడైన ప్రదీప్ వివాహ రిసెప్షన్‌కు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హాజరై నూతన వధూరులను ఆశీర్వదించారు. వెంకటగిరి పట్టణం ఎల్లంపల్లిలోని పునుగోటి సుబ్రమణ్యం కుమారుడు డాక్టర్ చెంచుశశిధర్ వివాహ రిసెప్షన్‌కు నేదురుమల్లి హాజరై వధూరులను ఆశీర్వదించారు.

శ్రావణ శుక్రవార పూజలు



నిమ్మకాయలతో ప్రత్యేక అలంకారంలో గ్రామదేవత పోలేరమ్మ, పోతురాజులు

నాయుడుపేటటౌన్: శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు పలు ఆలయాల్లో వ్రత పూజలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద గ్రామ దేవత పోలేరమ్మ, పోతురాజులకు నిమ్మకాయలతో అలంకారం చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారితో పాటు ఆలయం మొత్తం నిమ్మకాయలతో శోభాయమానంగా అలంకరించారు. దేవదాయ శాఖ ఈఓ రవికృష్ణ సారథ్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని వాసవీ కన్యాక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి బంగారు చీర, వెండి తోరణాలతో అలంకరించారు. సాయంత్రం అమ్మవారి ఆలయాల వద్ద మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు.

ఉచిత బస్సుకు శ్రీకారం



జెండా ఊపి ఆరంభిస్తున్న డీఎస్పీ గీతాకుమారి

చిల్లకూరు: కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సులను శుక్రవారం ఉచిత బస్సు ప్రారంభించింది. గూడూరులోని ఆర్టీసీ డిపో నుంచి పల్లె వెలుగు బస్సుల్లో మహిళల ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. డిపోలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో బస్సులను ఆరంభించారు. గూడూరు డీఎస్పీ గీతాకుమారి జెండా ఊపి బస్సులను ఆరంభించారు.
వెంకటగిరి రూరల్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా టికెట్లను పంపిణీ చేశారు. వెంకటగిరి డిపో నుంచి ఐదు రకాల 50 బస్సులను నడపనున్నట్లు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ



సైదాపురం: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు డిపి పోలయ్య కోరారు. మండల కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండాపు చెంగల్‌రావు, నవకోటి, మహంకాళి అనిల్, వెంకటరమణయ్య, జనార్దన్ ఉన్నారు.

సమరయోధుడికి సన్మానం



వెంకట నారాయణను సత్కరిస్తున్న నాయకులు

నాయుడుపేటటౌన్ : స్వాతంత్ర్య సమరయోధుడు మిరియాల వెంకట నారాయణను స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి శుక్రవారం సన్మానించారు. నాయుడుపేట ప్రాంతంలో కీలకంగా వ్యవహరించిన మిరియాల గోవిందయ్యతోపాటు ఆయన కుమారుడు మిరియాల వెంకట నారాయణ 18 ఏళ్ల వయసులో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. ప్రస్తుతం పట్టణంలోని బజారు వీధిలో ఉన్న మిరియాల వెంకట నారాయణ ఇంటి వద్దకు నాయకులు వెళ్లి ఆయనకు శాలువలు కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.

చికెన్ ధరలు		16.8.2025
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు		
బ్రాయిలర్ లైవ్	:	120
లేయర్ లైవ్	:	118
బ్రాయిలర్ చికెన్	:	220
బ్రాయిలర్ స్కిన్ లెస్	:	244
లేయర్ చికెన్	:	200



కోట: విద్యానగర్ గాంధీబొమ్మ సెంటర్‌లో ఎన్‌సీసీ క్యాడెట్ల ర్యాలీ



సూళ్లూరుపేట: స్పేస్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



చిల్లకూరు: జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే, డీఎస్పీలు

స్వతంత్రం.. సగర్వం.. త్రివర్ణం



సూళ్లూరుపేట: సీఐఎస్‌ఎఫ్ దళాల నుంచి సైనిక వందన సమర్పణను స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్యోద్యమ నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులు దేశనాయకుల వేషధారణలో అలరించారు. పలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులందజేశారు. చిట్టమూరు మండలం గునపాడు జెడ్పీహైస్కూల్లో దాత దేవారెడ్డి విజయులు రెడ్డి రూ.21,000 విలువ చేసే క్రీడా దుస్తులను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్‌కు సీఐఎస్‌ఎఫ్ దళాలు సైనిక వందనం సమర్పించాయి.

–సాక్షి నెట్‌వర్క్



సూళ్లూరుపేట : జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



చిట్టమూరు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి



వెంకటగిరి: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి: జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ



దక్కిలి: జెండా వందనం చేస్తున్న మండల రెవెన్యూ, పోలీసు అధికారులు



వాకాడు: స్వాతంత్ర్య వేడుకల్లో రెవెన్యూ అధికారులు



నాయుడుపేట: జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దీపిక



గూడూరు: దర్గా ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ముస్లింలు





సైదాపురం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సుభద్ర, కలువాయి : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ అనిల్‌కుమార్‌రెడ్డి



పెళ్లకూరు: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ హరికృష్ణ



డీవీ సత్రం: జెండా ఎగుర వేస్తున్న వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి



కోట: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ దాసరి అంజమ్మ



రాపూరు: కండలేరు గురుకుల పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపల్ భారతి



ఓజిలి: మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయలక్ష్మి, పాల్గొన్న వైస్ ఎంపీపీలు ప్రసాద్‌నాయుడు, మీనాక్షి

ఆదిలక్ష్మీదేవికి ప్రాకారోత్సవం





పెంచలకోనలో ఆదిలక్ష్మీ దేవికి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు , విశేషాలంకరణలో అమ్మవారు

రాపూరు: మండలంలోని పెంచలకోనలో ఆదిలక్ష్మీదేవికి శుక్రవారం ఆస్థానసేవ, ప్రాకారోత్సవం, కుంకుమార్చన పూజ నిర్వహించారు. శ్రావణ మాసంలో మూడవ శుక్రవారం కావడంతో ఆదిలక్ష్మీదేవి ఉత్సవమూర్తిని అమ్మవారి ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో పద్మపీఠంపై కొలువుదీర్చి వివిధరకాల పుష్పాలు ఆభరణాలతో అలంకరించి సహస్రనామార్చన, ఆస్థాన సేవ నిర్వహించారు. అనంతరం మేళతాళాలు మంగళ వాయిద్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రాకారోత్సవం, కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కండలేరులో 27.5 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 27.5 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. సోమశిల జలాశయం నుంచి కండలేరుకు 6600 క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 1800, పిన్నేరుకాలువకు 20, లోలెవల్ కాలువకు 30, మొదటిబ్రాంచ్ కాలువకు 80 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

మాంసం దుకాణాల్లో తనిఖీలు

నాయుడుపేటటౌన్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మాంసం విక్రయాలు జరపరాదని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాలను బేఖాతర్ చేస్తూ పలు మాంసం విక్రయాలు జరుపుతుండడంతో కమిషనర్ తనిఖీలు చేపట్టారు. పలు దుకాణాలు సీజ్ చేశారు. జరిమానాలు సైతం విధించినట్లు కమిషనర్ వెల్లడించారు.

మేరిగ ఆనందరావుకు ఘన నివాళి





ఆనందరావు పార్థివ దేహానికి పూలమాల వేస్తున్న నేతలు, మేరిగను పరామర్శిస్తున్న నాయకులు

చిట్టమూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండల నేతలు శుక్రవారం రాపూరులో మేరిగ ఆనందరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆనందరావుకు పలువురి నివాళి

చిల్లకూరు: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి ఆనందరావు గురువారం కన్నుమూశారు. ఈ మేరకు ఆయన భౌతిక కాయాన్ని రాపూరులోని లక్ష్మీపురంలో ఉన్న నివాసంలో ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న గూడూరు నియోజకవర్గ నాయకులు శుక్రవారం రాపూరుకు చేరుకుని ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన అనంతరం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను కలుసుకుని పరామర్శించారు.

భవనం శిథిలం.. చదువులు దైన్యం





కట్టువాపల్లె ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా పాఠశాల భవనం, శిథిలావస్థకు చేరిన భవనంలో కొనసాగుతున్న చదువులు

దొరవారిసత్రం: మండలంలో కట్టువాపల్లె గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాల సమస్యలతో కునారిల్లుతోంది. స్కూలు భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కొన్నేళ్లుగా సమస్యల నడుమ విద్యాభ్యాసం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఇది తెలిసినా పటిష్ట చర్యలు తీసుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో అదనపు పాఠశాల భవనం, విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్డి నిర్మాణం కోసం రూ.8లక్షలు మంజూరు చేశారు. ఈపనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పాఠశాల భవనం లెంటిల్ లెవల్ వరకు, మరుగుదొడ్డి పనులు శ్లాబ్ స్థాయి వరకు నిర్మించి అర్థాంతరంగా నిలిపేశారు. ఈ విద్యా సంవత్సరంలో భవన వసతి లేదనే నెపంతో సుమారు మైలు దూరంలోని కట్టువాపల్లెలో శిథిలాస్థకు చేరి మూతబడిన ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చి కొనసాగిస్తున్నారు. కాలనీకి చెందిన 14మంది విద్యార్థులు నానా ఇబ్బందుల నడుమ అక్కడికి వెళ్లి చదువుకోవాల్సి వస్తోంది. గ్రామంలోని పాఠశాల శ్లాబ్, కిటికీల తలుపులు దెబ్బతిని పాడుబడి భవనంలా దర్శనమిస్తోంది. పైగా, ఇక్కడ శాశ్వత టీచర్ లేకపోడంతో కొన్నేళ్లుగా డిప్యుటేషన్‌పై నియమితులైన టీచర్లు విద్యాబోధన చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో అసంపూర్తి భవనం పూర్తి చేసి, తమ పిల్లల చదువులు సాఫీగా సాగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



తుప్పు పట్టిపోతున్న భవన నిర్మాణ సామగ్రి